# పార్టీలు పారా హుషార్

- ఇక అక్రమాలకు చెక్
- ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ వాహనాలపై నిఘా కెమెరాలు
- 50 మీటర్ల దూరం వరకు రికార్డు

కలెక్టరేట్, నవంబర్ 1: సాధారణ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఇక అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తూ, అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే ఎన్నికల సంఘం జిల్లాలో 14 ఫ్లయింగ్ స్క్వాడ్, 14 స్టాటిస్టిక్స్ సర్వేలైన్స్, 9 వీడియో సర్వే లైన్స్, 5 వీడియో వ్యూయింగ్, 19 ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేసింది. తాజాగా వీటికి తోడు పిటిజడ్ కెమెరాలతో కూడా నిఘా పెట్టింది. ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాలు వినియోగించే వాహనాలకు వీటిని అమర్చి, నిరంతరం నియోజకవర్గాల్లో పరిశీలించేందుకు చర్యలు చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఈ కెమెరాలతో 50 మీటర్ల దూరం వరకు కనిపించే చిత్రాలను రికార్డు చేయవచ్చు. ఎన్నికల సంఘంచే ధ్రువీకరించి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలైన్ బృందాలు వినియోగిస్తున్న వాహనాలకు వీటిని బిగించారు. జిల్లాకు 15 వాహనాలను కేటాయించగా, కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు 4, హుజూరాబాద్‌కు 5, మానకొండూర్‌కు 3, చొప్పదండికి 3 చొప్పున వాహనాలు షిఫ్టుల వారీగా పని చేయనున్నాయి. ఈ వాహనాలు బుధవారం జిల్లాలోని ఆయా సెగ్మెంట్‌లలోని రిటర్నింగ్ కార్యాలయాలకు చేరుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లెక్సీలు ఏర్పాటు చేయడం, ఓటర్లను ఆకర్షించే బహుమతులు, ఇతర వస్తువులు పంపిణీ చేయడం, రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు మద్దతుగా గోడలపై రాసే రాతలను ఈ కెమెరాలు చిత్రీకరిస్తాయి. వీటిని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌లోని కంప్యూటర్లతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘంలోని ప్రత్యేక సెల్‌కు,



కెమెరాలు అమర్చిన వాహనాలు

జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఐదు చెక్‌పోస్టులకు జీపీఎస్‌తో అనుసంధానించారు. అధికారులు ఎప్పటికప్పుడు వీటిని పరిశీలిస్తూ, వెంటనే సంబంధిత పార్టీలు, అభ్యర్థులపై చర్యలు తీసుకునే అవకాశముంటుంది. దీంతో పార్టీలు, అభ్యర్థుల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేస్తూ, ప్రచారం కూడా ఆచితూచి చేసుకోవాల్సిన పరిస్థితులను ఎన్నికల సంఘం సృష్టించింది. అలాగే నిబంధనలకు వ్యతిరేకంగా ప్రచారం చేసే అభ్యర్థుల ఆధారాలు కూడా సేకరించినట్లవుతుందని జిల్లా ఎన్నికల యంత్రాంగం పేర్కొంటుంది.



రేణికుంట చెక్‌పోస్ట్ వద్ద మంత్రి గంగుల వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

## మంత్రి గంగుల వాహనం తనిఖీ

తిమ్మాపూర్, నవంబర్1: ఎన్నికల తనిఖీ అధికారులు అనుమానం వచ్చిన ఏ వాహనాన్నీ వదలడం లేదు. బుధవారం ఉదయం మంత్రి గంగుల కమలాకర్ హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు వస్తుండగా తిమ్మాపూర్ మండలం రేణిగుంట టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్దకు రాగానే అధికారులు వాహనాన్ని ఆపారు. మంత్రి వాహనశ్రేణితో పాటు గంగుల ప్రయాణిస్తున్న వాహనాలను సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులకు మంత్రి గంగుల సహకరించారు. ఈ ఆసక్తికర సంఘటనను టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు.

# ఎన్నికల అధికారులు వీరే..

- ఈసీకి కలెక్టర్ నివేదిక..
- అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా తహసీల్దార్లు

కరీంనగర్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): నియోజకవర్గాల వారీగా ఎన్నికల విధులు నిర్వహించేందుకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి బుధవారం నివేదిక సమర్పించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కరీంనగర్‌కు ఆర్డీవో కే మహేశ్‌కుమార్, చొప్పదండికి స్థానిక సంస్థల అసిస్టెంట్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మానకొండూర్‌కు రెవెన్యూ విభాగం అడిషనల్ కలెక్టర్ కే లక్ష్మీకిరణ్, హుజూరాబాద్‌కు స్థానిక ఆర్డీవో ఎస్ రాజును రిటర్నింగ్ అధికారులుగా ఇది వరకే నియమించారు. ప్రస్తుతం ఆయా నియోజకవర్గాలకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి నివేదిక సమర్పించారు. ఇందులో కరీంనగర్ అర్బన్‌కు మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ వీ రమేశ్‌ను నియమించారు. మిగతా నియోజకవర్గాల్లోని ఆయా మండలాల తహసీల్దార్లనే అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమించారు. కరీంనగర్ రూరల్‌కు పీ నవీన్‌కుమార్, కొత్తపల్లికి ఎన్ రాజేశ్‌ను నియమించారు. చొప్పదండికి జే నరేందర్, రామడుగుకు బీ భాస్కర్, గంగాధరకు జీ రమేశ్‌బాబు, చొప్పదండి పట్టణానికి (మున్సిపల్ కమిషనర్) పీ శాంతికుమార్, బోయినపల్లికి డీ పుష్పలత, కొడిమ్యాలకు కే రవికాంత్, మల్యాలకు పీ మునీందర్‌ను నియమించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్‌కు సీహెచ్ రాజు, శంకరపట్నంకు జే అనుపమ, తిమ్మాపూర్‌కు కే కనకయ్య, గన్నేరువరంకు ఎం భిక్షపతి, ఇల్లందకుంటకు జావీద్ అహ్మద్, బెజ్జంకికి వై శ్యాంను నియమించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్‌కు కే విజయ్‌కుమార్, వీణవంకకు ఎం తిరుపతి రావు, జమ్మికుంటకు ఎం రాజమణి, ఇల్లందకుంటకు పీ రాణి, హుజూరాబాద్ పట్టణానికి (మున్సిపల్ కమిషనర్) ఎస్ సమ్మయ్య, కమలాపూర్‌కు పీ మాధవిని నియమించారు.

# రాహుల్‌కు కనీస పరిజ్ఞానం లేదు

- అవగాహన లేకుండా మాట్లాడుతున్నడు
- 100 సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్దార్ రవీందర్‌సింగ్

కార్పొరేషన్, నవంబర్ 1 : కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ కుటుంబ పాలన అంటూ మాట్లాడడం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని, ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ విమర్శించారు. ఆయనకు సిగ్గు, శరం ఉండాలని, రాహుల్‌కు చెందిన ఒకే కుటుంబంలో ఎన్ని పోస్టులు ఉన్నాయో ఒక్కసారి ఆలోచించుకోవాలని హితవుపలికారు. బుధవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ఆకాశాన్ని, భూమి, పాతాళాన్ని వదలకుండా అనేక అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఆకాశంలో విమానాలను, భూమిపై కామెన్‌వెల్త్, ఏషియన్స్ గేమ్స్‌లో అవినీతి, పాతాళంలోని బొగ్గులో కుంభకోణాలు చేశారని గుర్తు చేశారు. ముందు వీటిపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హింసా రాజకీయాలను ప్రోత్సహించేది కాంగ్రెస్సేనని విమర్శించారు. 1984 నుంచి ఇప్పటి వరకు ఎంత మేరకు హింస చేశారో కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ.80 వేల కోట్లతో నిర్మిస్తే దానిలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని అవగాహన లేకుండా మాట్లాడుతున్న నాయకుడు రాహుల్‌గాంధీ అని ఎద్దేవా చేశారు. రాహుల్ స్పీకర్ కాదని కేవలం రీడర్ మాత్రమేనన్నారు. అందుకే ముందు విషయాలను తెలుసుకొని మాట్లాడడం నేర్చుకోవాలని హితవుపలికారు. రాష్ట్రంలో 16 లక్షలకు పైగా కల్యాణలక్ష్మి చెక్కులు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. 2014 నుంచి 24 గంటలు కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో 35 రోజులుగా వర్షం లేకున్నా రాష్ట్రంలోని అన్ని చెరువులు, కుంటలు, బావులు, రిజర్వాయర్లు నిండుకుండల్లా ఉన్నాయన్నారు. దీనికి కారణం సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్లేనని పేర్కొన్నారు. దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ సభ్యత్వం లేని వారికి కూడా టిక్కెట్లు ఇస్తున్నారని, బీజేపీకి పోటీ చేసేందుకు కనీసం అభ్యర్థులే లేని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో జరిగిన తీరులోనే ఈ ఎన్నికల్లోనూ బీజేపీకి 100కు పైగా స్థానాల్లో డిపాజిట్లు కూడా రావన్నారు. ఈ ఎన్నికల్లో వంద సీట్లకుపైగా సాధించి మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలందరూ మరోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గాలి రవి, రాములు, కెమసారం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాల స్వీకరణపై అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

కలెక్టరేట్, నవంబర్ 1 : సాధారణ ఎన్నికల్లో నామినేషన్ పత్రాలు స్వీకరించడంపై సంబంధిత అధికారులు, సహాయాధికారులు అవగాహన కలి గి ఉండాలని, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ మాక్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులు నామినేషన్ పత్రాలు అందించే కౌంటర్‌తోపాటు అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్వో కార్యాలయంలో గోడ గడియారాలు ఏర్పా టు చేయాలని ఆదేశించారు. నామినేషన్ పత్రాల పరిశీలనపై సిబ్బంది పూర్తి స్పష్టతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ల విధుల్లో పాల్గొనే సిబ్బందితోపాటు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, మహేశ్వర్, రాజు, తహసీల్దా ర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాక్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

VEHICLE FOR SALE

★ Maruthi Baleno, Petrol 2019 Model Veh No.TS02FC5566 Contact For: Indusind Bank Cell: 9959345748
NTK-316677

BUSINESS OFFER

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-AII

CHANGE OF NAME

★ I, MANIPALA RAMULU, R/o. 5-107/5/3, Madhura Nagar, Gangadhara, Karimnagar, TS. Changed My Name as MANUPALA RAMU, S/o. Manupala Brahma Chary.
NT-320792

★ I, KUMMARI BABAYI, D/o. Yellaiah, R/o. 2-4-161, Ambedkar Nagar, Vemulawada, Rajanna Sircilla, TS, have Changed My Name as ADELLI BABAI, W/o. Adelli Parsharam.
NT-320792

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194